## మానవ అక్రమ రవాణా అరికట్టాలి

బడంగ్‌పేట, అక్టోబర్ 23: మానవ అక్రమ రవాణాను అరికట్టాల్సిన బాధ్యత ప్రతిపౌరుడిపై ఉన్నదని సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ బలరామకృష్ణ, సూపర్‌వైజర్ నారాయణమ్మ అన్నారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ, జిల్లా శిశు సంక్షేమ శాఖ హయత్‌నగర్ ప్రాజెక్టు సరూర్‌నగర్ కార్యాలయంలో మానవ అక్రమ రవాణాపై అంగన్‌వాడీ టీచర్లకు రెండు రోజుల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మనుషుల అక్రమ రవాణాను నిర్మూలించాలంటే ప్రజల భాగస్వామ్యం ఉండాలన్నారు. యువతులను ఉద్యోగం, ప్రేమ, పెండ్లి, సినిమా పేరుతో మోసం చేస్తున్నారని, ప్రతీఒక్క మహిళ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరికైనా ఎలాంటి సమస్య వచ్చినా అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజ్వల ఆధ్వర్యంలో 2600 మంది అమ్మాయిలను కాపాడినట్టు తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, హత్యాచారాలు జరిగినట్టు తెలిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారమివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ గీత, కల్యాణి, యాదగిరి, ప్రజ్వల ప్రతినిధులు చెన్నకేశవ్, అంగన్‌వాడీ టీచర్లు బిరుదు యశోద, రేణుక, అనంత, సునీత, రజినీ, మహేశ్వరి, పద్మశ్రీ, వరలక్ష్మి, శోభ, శోభలత, ఇందిర, కళమ్మ, మస్రు, యాదమ్మ, గంగా, శ్రీలక్ష్మి, రజినీ, సరళ, రెహానా తదితరులు పాల్గొన్నారు.

**NOTICE**

Model Co-operative Urban Bank Ltd. kept Ineligible Shareholders or Voters List on the Notice Board of Dilsukhnagar Branch. Shareholders may visit the Branch, verify the List and indicate objections, if any before 02-11-2024.

**Chief Executive Officer**

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

కావూరిహిల్స్ శాఖ–13561
ప్లాట్ నెం.10, 76, సాయినగర్, అయ్యప్ప సొసైటీ,
మాధాపూర్, హైదరాబాద్-500081

**స్వాధీనతా ప్రకటన {రూల్ 8(1)} (స్థిరాస్తి కొరకు)**

దిగువ సంతకందారు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కావూరిహిల్స్ శాఖ, ప్లాట్ నెం.10, 76, సాయినగర్, అయ్యప్ప సొసైటీ, మాధాపూర్, హైదరాబాద్–500081 యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి అరవై రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 68,91,076.63** (అరవై ఎనిమిది లక్షల తొంబై ఒక్క వేల డబ్బై ఆరు రూపాయల అరవై మూడు పైసలు మాత్రమే)లను తిరిగి చెల్లించవలసిందిగా **రుణగ్రహీత: మెసర్స్ సన్ బేవరేజెస్ (భాగస్వామ్య సంస్థ), మేనేజింగ్ పార్టనర్ ముప్పిడి సురేందర్ రెడ్డి మరియు** Ms **ముప్పిడి స్వర్ణ రెడ్డి** వారిని కోరుతూ **30.07.2024** తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేశారు.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాల్ని వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **18 అక్టోబర్ 2024న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏవేని లావాదేవీలు **రూ. 68,91,076.63** (అరవై ఎనిమిది లక్షల తొంబై ఒక్క వేల డబ్బై ఆరు రూపాయల అరవై మూడు పైసలు మాత్రమే) మరియు దానిపై వడ్డీ కలిపి సదరు మొత్తం కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చార్జ్‌కి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు రుణగ్రహీతకు అందుబాటులో గల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్–సెక్షన్(8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

**స్థిరాస్తి వివరణ**

**శ్రీ ముప్పిడి సురేందర్ రెడ్డి**కి చెందిన, రంగారెడ్డి జిల్లా, కీసర మండలం, రాంపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద గల, సర్వే నెం.386లో (ఎక.2–06 గుంటలలో) ఎక.0–21 1/2 గుంటలు విస్తీర్ణం భూమి మరియు భవనం యావత్తు, **సరిహద్దులు:** ఉత్తరం: రోడ్, దక్షిణం: సర్వే నెం.386 పార్ట్, తూర్పు: సుగుణ మరియు జమ్మల రాములుకు చెందిన సర్వే నెం.386 పార్ట్, పడమర: సర్వే నెం.402లో వ్యవసాయ భూమి.

**తేది: 18-10-2024, ప్రదేశం: హైదరాబాద్** | **అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

# అపోహలు వద్దు.. నిందితుడిని అరెస్టు చేశాం..

## మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి వెల్లడి

### బాలికపై జరిగిన అఘాయిత్యం కేసు విషయంలో డీసీపీని కలిసిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే


యువకులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 23: దుండిగల్ పీఎస్ పరిధిలోని భౌరంపేటలో బాలికపై జరిగిన అఘాయిత్యంపై పోక్సో చట్టం అమలు చేసి, నిందితుడిని రిమాండ్‌కు తరలించామని మేడ్చల్ జోన్ డీసీపీ ఎన్.కోటిరెడ్డి తెలిపారు. ఈ కేసును పోలీసులు గోప్యంగా ఉంచుతున్నారని, నిందితుడిని ఉరితీయాలని, న్యాయం జరిగే వరకు ఆందోళనలు చేపట్టాలని పలు సంఘాలు, వ్యక్తులు పెట్టిన పోస్టులు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. ఈ క్రమంలోనే బుధవారం భౌరంపేట ప్రాంతానికి చెందిన యువకులు పెద్ద ఎత్తున పేట్ బషీరాబాద్‌లోని డీసీపీ కార్యాలయానికి తరలివచ్చారు. ఈ కేసులో ఎలాంటి చర్యలు తీసుకున్నారు.. అని అడిగారు. దీనిపై స్పందించిన డీసీపీ కోటిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో వస్తున్న కొన్ని ప్రచారాలు మా దృష్టికి వచ్చాయన్నారు. బాలికపై జరిగిన అఘాయిత్యంపై ఇప్పటికే నిందితుడిని జైలుకు పంపినట్టు తెలిపారు. దీనిపై ఎలాంటి అపోహలు అవసరం లేదన్నారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశామని, ఇతర ఆధారాలను కూడా సేకరిస్తున్నామన్నారు.

**సత్వర చర్యలు తీసుకోవాలి: ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ**

భౌరంపేటలో బాలికపై జరిగిన అఘాయిత్యంపై పోలీసులు సత్వర చర్యలు తీసుకోవాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు బుధవారం డీసీపీ కోటిరెడ్డిని కోరారు. భౌరంపేటకు చెందిన యువకులు పెద్ద ఎత్తున పోలీస్‌స్టేషన్‌కు తరలివచ్చారు. ఈ విషయం తెలుసుకున్న వారు డీసీపీ కార్యాలయానికి వచ్చి యువకులతో చర్చించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వంపై కూడా ఒత్తిడి తెస్తామంటూ స్థానిక యువకులకు హామీ ఇచ్చారు.



ఎక్మో చికిత్సతో కోలుకున్న వ్యక్తితో ఎల్బీనగర్ కామినేని దవాఖాన వైద్యులు

## ఎల్బీనగర్ కామినేని దవాఖానలో అరుదైన చికిత్స

మన్సూరాబాద్, అక్టోబర్ 23: డెంగ్యూతో తీవ్రంగా ఊపిరితిత్తులు దెబ్బతిని.. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ వ్యక్తికి ఎల్బీనగర్ కామినేని దవాఖాన వైద్యులు ప్రాణం పోశారు. ఎక్మో సహాయంతో ఆరు రోజుల పాటు చికిత్సను అందించి.. అతడు కోలుకునేలా చేశారు. ఎల్బీనగర్‌లోని కామినేని దవాఖానలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ కె. వెంకటరమణ, డాక్టర్ శృంగల దేవిజన్ వివరాలు వెల్లడించారు. నగరంలోని నాచారం ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి (51)కి డెంగ్యూ కారణంగా ఊపిరితిత్తులు దెబ్బతిన్నాయి. ఆక్సిజన్ శాచ్యురేషన్ పడి పోవడంతో చికిత్స నిమిత్తం ఎల్బీనగర్‌లోని కామినేని దవాఖానలో చేర్పించారు. ఆస్పత్రిలో చేర్పించే సమయంలో అతడి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. విషయాన్ని కుటుంబ సభ్యులకు వివరించి.. ఎక్మో అమర్చి చికిత్సను ప్రారంభించారు. వైద్యుల శ్రమ ఫలితంగా అతడు ఆరు రోజుల్లోనే కోలుకోగా.. తొమ్మిది రోజుల అనంతరం అతడిని డిశ్చార్జి చేశారు.

### సైబర్‌నేరగాళ్ల ఖాతా నుంచి

## బాధితుడి ఖాతాలోకి సొమ్ము

సిటీబ్యూరో, అక్టోబర్ 23 (నమస్తే తెలంగాణ): సైబర్‌నేరగాళ్లు దోచుకున్న సొమ్ములో నుంచి రూ.53 లక్షలు బాధితుడి ఖాతాలోకి సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులు తిరిగి రప్పించారని నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. సైబర్‌నేరగాళ్లు 84 ఏండ్ల వృద్ధుడికి వాట్సాప్‌లో వీడియో కాల్ చేశారు. మీకు రూ.68 కోట్ల విలువైన ఆర్థిక నేరానికి సంబంధించిన కేసుతో సంబంధం ఉన్నదని, మిమ్మల్ని అరెస్ట్ చేస్తామంటూ సైబర్ చీటర్స్ పోలీసుల వేషంలో బెదిరింపులకు దిగారు. భయపడిన బాధితుడు నేరగాళ్లు చెప్పినట్టు దఫదఫాలుగా రూ. 2.88 కోట్లు వివిధ బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్ చేశాడు. ఈ మోసంపై బాధితుడు ఫిర్యాదు చేయడంతో సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి, ఇన్‌స్పెక్టర్ ప్రసాదరావు నేతృత్వంలో దర్యాప్తు ప్రారంభించారు. తొలుత సైబర్‌నేరగాళ్లకు సంబంధించిన సూరత్‌లోని యాక్సిస్ బ్యాంకు ఖాతాలో రూ.53 లక్షలు, కేరళలోని ఎస్బీఐలో రూ.50 లక్షలు ఫ్రీజ్ చేయించారు. ఆ నగదును కోర్టు అనుమతితో రూ.53 లక్షలు బాధితుడి ఖాతాలో డిపాజిట్ చేయించారు.

## హోరాహోరీగా ఎస్‌ఎఫ్‌ఏ పోటీలు

హైదరాబాద్, ఆట ప్రతినిధి: హైదరాబాద్ వేదికగా స్పోర్ట్స్ ఫర్ ఆల్ (ఎస్‌ఎఫ్‌ఏ) పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. టోర్నీలో తొమ్మిదో రోజైన బుధవారం కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన బాలికల బ్యాడ్మింటన్ అండర్–11 డబుల్స్ ఫైనల్‌లో పూజ, సాయి జోడీ స్వర్ణం కైవసం చేసుకోగా, బాలుర అండర్–13లో ధీరజ్– దర్శిల్ జంట పసిడి దక్కించుకున్నది. క్యారమ్స్ బాలికల అండర్–12 సింగిల్స్‌లో ఖాతూన్ స్వర్ణం సొంతం చేసుకోగా, బాలుర విభాగంలో శ్రీకార్తి ఇక్ష్వాక్ విజేతగా నిలిచాడు. వాలీబాల్ అండర్–12 బాలికల ఫైనల్‌లో ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ టైటిల్ దక్కించుకుంది. గచ్చిబౌలి స్టేడియంలో అథ్లెటిక్స్ పోటీలు బుధవారంతో ముగిశాయి.

# అనధికారిక సైరన్లపై స్పెషల్ డ్రైవ్

### వెస్ట్‌జోన్ పరిధిలో

### 42 వాహనాల సైరన్లు తొలగింపు


వాహనాల స్టిక్కర్లను తొలగిస్తున్న ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే, ఏసీపీ హరిప్రసాద్

బంజారాహిల్స్, అక్టోబర్ 23: సుప్రీం కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ.. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలకు సైరన్లు వాడుతున్న వారిని గుర్తించేందుకు నగర పోలీస్ కమిషనర్ ఆదేశాలతో వెస్ట్‌జోన్ పరిధిలో ట్రాఫిక్ పోలీసులు బుధవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే, వెస్ట్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ కట్టా హరిప్రసాద్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ క్లబ్, బంజారాహిల్స్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ చౌరస్తా, పంజాగుట్టలోని ఎన్‌ఎఫ్‌సీఎల్ జంక్షన్, అమీర్‌పేటలోని మైత్రీవనం.. తదితర ప్రాంతాల్లో నిర్వహించిన ఈ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా 42 వాహనాలకు అనధికారికంగా ఏర్పాటు చేసుకున్న సైరన్లను తొలగించారు. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, కొంతమంది మాజీ కార్పొరేటర్లకు చెందిన వాహనాలతో పాటు వారి కుటుంబసభ్యులు కూడా సైరన్లు ఏర్పాటు చేసుకొని తిరుగుతున్నట్లు ట్రాఫిక్ పోలీసులు గుర్తించి, వాటిని తీసి వేయించారు. ఈ సందర్భంగా వెస్ట్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ హరిప్రసాద్ మాట్లాడుతూ.. సుప్రీం కోర్టు ఉత్తర్వుల ప్రకారం కేవలం పోలీసు అధికారిక వాహనాలు, అంబులెన్స్‌తో పాటు ప్రత్యేక అనుమతి తీసుకున్న వీఐపీల వాహనాలకు మాత్రమే సైరన్లు వినియోగించాల్సి ఉంటుందన్నారు. అయితే, చాలా మంది వీఐపీలు ఇష్టారాజ్యంగా సైరన్లు వాడుతున్నట్లు గుర్తించి, వాటిని తొలగిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గమనించి.. తమ వాహనాలకు నిబంధనలకు విరుద్ధంగా ఉన్న సైరన్లను తొలగించాలని కోరారు.

## హత్య కేసులో నిందితుడి అరెస్టు

మారేడ్‌పల్లి, అక్టోబర్ 23: నెల రోజుల కిందట జరిగిన హత్య కేసులోని నిందితుడిని సికింద్రాబాద్ రైల్వే పోలీసులు బుధవారం అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను రైల్వే డీఎస్పీ జావెద్, రైల్వే ఇన్‌స్పెక్టర్ సాయి ఈశ్వర్‌గౌడ్ వెల్లడించారు. మధ్యప్రదేశ్‌కు చెందిన సుభాష్ బహేశ్వర్ (39) బతుకుదెవురు కోసం 2009లో నగరానికి వచ్చి, లాలాగూడలోని మెట్టుగూడ ప్రాంతంలో ఉంటూ.. రైల్వే కాంట్రాక్టర్ వద్ద సెంట్రింగ్ పనులు చేస్తున్నాడు. నగరంలోని ఆయా రైల్వే స్టేషన్లలో కూడా కూలీ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో నిసాద్ రాయ్ సనై అనే వ్యక్తి అతడిని బెదిరించి డబ్బులు వసూలు చేయడం ప్రారంభించాడు. డబ్బు అవసరమున్న ప్రతిసారి అతడికి ఇస్తున్నాడు. డబ్బులు లేని సమయంలో బెదిరిస్తున్నాడు. సుభాష్ బహేశ్వర్ వద్ద ఉన్న మొత్తం డబ్బును నిసాద్ రాయ్ లాక్కునే ప్రయత్నం చేయగా.. కర్రతో దాడి చేయడంతో అతడు మరణించాడు. అదే రోజు రాత్రి 10వ నంబర్ ప్లాట్‌ఫారంపై గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా బుధవారం ఉదయం సీతాఫల్‌మండి రైల్వేస్టేషన్‌లో అనుమానాస్పదంగా తిరుగుతున్న సుభాష్ బహేశ్వర్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా.. చేసిన నేరాన్ని అంగీకరించాడు. దీంతో రైల్వే పోలీసులు అతడిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు.

## దారి దోపిడీలకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్

సైదాబాద్, అక్టోబర్ 23: ముగ్గురు యువకులు ఓ ముఠాగా ఏర్పడి.. దారి దోపిడీలకు పాల్పడుతున్నారు. వారిని సైదాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి చోరీ సొత్తును స్వాధీనం చేశారు. ఇన్‌స్పెక్టర్ కె. రాఘవేందర్, డీఐ ఆనంద్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. సింగరేణికాలనీకి చెందిన ఓ బాలుడు, జీహెచ్‌ఎంసీ దినసరి ఉద్యోగి పి. ప్రసాద్, మణేశ్ కలిసి ఒక ముఠాగా ఏర్పడ్డారు. కాగా, ఈ నెల 17, 19 తేదీల్లో సైదాబాద్ ఎస్బీహెచ్ కాలనీకి చెందిన వ్యాపారి రామ్మోహన్ యాదవ్, పాతబస్తీ మొఘల్‌పురాకు చెందిన మరో ఇద్దరు కలిసి సింగరేణికాలనీకి పని నిమిత్తం వచ్చారు. వీరి రాకను గమనించిన ముగ్గురు యువకుల ముఠా.. వారిని అటకాయించి దాడికి పాల్పడ్డారు. వారి వద్ద ఉన్న సెల్‌ఫోన్లు, నగదును తస్కరించారు. బాధితులు సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితులను బుధవారం అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా మార్కెట్లో ఈఎస్ఐ మందుల విక్రయం

### బట్టబయలు చేసిన డీసీఏ అధికారులు

### రూ.4.87లక్షల విలువ చేసే ఔషధాలు సీజ్

సిటీబ్యూరో, అక్టోబర్ 23 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వ ఈఎస్ఐ డిస్పెన్సరీలలో రోగులకు అందించాల్సిన మందులను నిబంధనలకు విరుద్ధంగా బయట మార్కెట్లో విక్రయిస్తున్న ఒక మెడికల్ షాప్‌పై డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు దాడులు జరిపారు. ఈ దాడుల్లో రూ.4.87లక్షల విలువ చేసే ఔషధాలను సీజ్ చేశారు. డీసీఏ డీజీ కమలాసన్‌రెడ్డి కథనం ప్రకారం.. ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్, సిర్పూర్‌లోని ఈఎస్ఐ డిస్పెన్సరీలో మురళీరావు గ్రేడ్–2 ఫార్మసిస్ట్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. మార్కెట్ కంటే తక్కువ ధరలకు ఈఎస్ఐ మందులు విక్రయించేందుకు కరీంనగర్‌లోని శ్రీశ్రీనివాస మెడికల్ అండ్ జనరల్ స్టోర్ మేనేజింగ్ పార్ట్‌నర్ గంప కృష్ణతో ఒప్పందం కుదుర్చున్న ఈఎస్ఐ ఉద్యోగి మురళీరావు.. డిస్పెన్సరీలో రోగులకు ఇవ్వాల్సిన మందులను దారిమళ్లిస్తున్నాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న డీసీఏ అధికారులు కరీంనగర్‌లోని శ్రీనివాస మెడికల్ షాప్‌పై దాడులు చేసి, రూ.4.87 లక్షల విలువ చేసే ఐదు రకాల ఔషధాలు సీజ్ చేశారు.

## మెడికల్ షాప్‌పై డీసీఏ దాడులు

### గడువు తీరిన ఔషధాలు సీజ్

సిటీబ్యూరో, అక్టోబర్ 23 (నమస్తే తెలంగాణ): నిబంధనలకు విరుద్ధంగా గడువు తీరిన ఔషధాలను విక్రయిస్తున్న ఓ మెడికల్ షాప్‌పై డీసీఏ అధికారులు దాడులు జరిపారు. ఈ దాడుల్లో రూ.60వేల విలువ చేసే గడువు తీరిన ఔషధాలను సీజ్ చేశారు. డీసీఏ డీజీ వి.బి.కమలాసన్‌రెడ్డి కథనం ప్రకారం.. సికింద్రాబాద్, వారసిగూడ నామాలగుండు ప్రాంతంలోని భార్గవి మెడికల్ స్టోర్స్‌లో పెద్ద ఎత్తున గడువు తీరిన ఔషధాలను విక్రయిస్తున్నారు. సమాచారం అందుకున్న డీసీఏ అధికారులు ఆ మెడికల్ షాప్‌పై దాడులు జరిపి.. రూ.60వేల విలువ చేసే 54 రకాల గడువు తీరిన ఔషధాలను సీజ్ చేశారు. ఈ దాడుల్లో డీసీఏ అసిస్టెంట్ డైరెక్టర్ డి.సరిత, డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు బి.గోవింద్ సింగ్, జి.అనిల్, పి.రేణుక తదితరులు పాల్గొన్నారు.


విజేతలతో సీపీ సీవీ ఆనంద్, పోలీసు అధికారులు

## డ్యూటీమీట్ విజేతలకు సీపీ సీవీ ఆనంద్ అభినందనలు

సిటీబ్యూరో, అక్టోబర్ 23 (నమస్తే తెలంగాణ): తెలంగాణ పోలీస్ డ్యూటీమీట్‌లో ప్రతిభ కనబర్చిన సిటీ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన 35 మంది పోలీసు అధికారులకు సీపీ సీవీ ఆనంద్ అభినందనలు తెలిపారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో సీపీని బుధవారం విజేతలు కలిశారు. ఈ సందర్భంగా సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. ఇంత మంది విజేతలుగా గెలవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ సందర్భంగా విజేతలకు ఆయన నగదు బహుమతిని అందజేసి, సత్కరించారు. ఈ ఏడాది నగర పోలీసులు ఐదు గోల్డ్, రెండు సిల్వర్, ఐదు రజిత పతకాలు సాధించారని తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, మరిన్ని బంగారు పతకాలు సాధించి హైదరాబాద్ సిటీ పోలీసులకు మంచి పేరు తేవాలని కోరారు. ఇక ముందు ఏదైనా సహాయ సహకారాలు కావాలంటే అధికారులు మీకు సహకరిస్తారని తెలిపారు. టీమ్ వర్క్ ప్రోగ్రాములతో స్నేహ భావం పెరిగి.. ఏ సమస్యనైనా సులువుగా పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డీసీపీ శ్వేతతో పాటు విజేతలు, అధికారులు పాల్గొన్నారు.

## ఐదో అంతస్తు పైనుంచి పడి విద్యార్థి మృతి

మాదాపూర్, అక్టోబర్ 23: ప్రమాదవశాత్తు ఓ విద్యార్థి కాలు జారీ 5వ అంతస్తు పైనుంచి పక్కనే నిర్మాణంలో ఉన్న భవనంలో పడిపోయాడు. తీవ్రంగా గాయపడిన అతడు దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన మంగళవారం అర్ధరాత్రి మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్ కథనం ప్రకారం... కడప జిల్లా రైల్వే కోడూరుకు చెందిన శివకుమార్‌రెడ్డి (17) మాదాపూర్‌లోని చందానాయక్ తండాలోని నారాయణ కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. అతడితో పాటు నిఖిల్, యశ్వంత్, బాల గణేశ్ నారాయణ కళాశాలకు చెందిన బాసర క్యాంపస్ హాస్టల్‌లోని 501 గదిలో ఉంటున్నారు. మంగళవారం సాయంత్రం స్టడీ అవర్ ముగించుకొని రాత్రి 10 గంటలకు అందరు కలిసి హాస్టల్ గదిలోకి వెళ్లారు. అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో శివకుమార్‌రెడ్డి తన స్నేహితులతో కలిసి 5వ అంతస్తులో ఉన్న గ్రిల్స్ లేని కిటికీలో నుంచి దిగి.. బయటకు వెళ్లి వద్దామనుకున్నాడు. ఈ క్రమంలో శివకుమార్‌రెడ్డి తొలుత దిగేందుకు ప్రయత్నించి.. ప్రమాదవశాత్తు కాలు జారీ హాస్టల్ భవనానికి ఆనుకొని నిర్మాణంలో ఉన్న భవనంలో పడిపోయాడు. వెంటనే అతడి స్నేహితులు కిందకు దిగి చూడగా.. శివకుమార్‌రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. స్నేహితులు, హాస్టల్ వార్డెన్ పోలీసులకు సమాచారమిచ్చారు. అతడిని సమీపంలోని దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి చిన్నాన్న కిరణ్ కుమార్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.


లాస్ట్ హౌజ్ కాఫీ షాప్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న ఏఎంఓహెచ్ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి

## లాస్ట్ హౌజ్ కాఫీ షాప్‌లో.. గడువు తీరిన ఆహార పదార్థాలు

కొండాపూర్, అక్టోబర్ 23: శుచి, శుభ్రతను పాటించకుండా గడువు తీరిన ఆహార పదార్థాలను వినియోగదారులకు అందిస్తున్నారన్న సమాచారంతో మాదాపూర్ కావూరిహిల్స్ అమర్ కో ఆపరేటివ్ సొసైటీలోని లాస్ట్ హౌజ్ కాఫీ షాప్‌లో బుధవారం శేరిలింగంపల్లి సర్కిల్ –20 ఏఎంఓహెచ్ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రూ.50వేల విలువజేసే గడువు తీరిన ఆహార పదార్థాలు సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. శుచి, శుభ్రత లేకుండా కిచెన్‌ను కొనసాగిస్తున్నట్లు గుర్తించామన్నారు. కాఫీ షాప్ నిర్వాహకులకు నోటీసులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. హోటల్స్ నిర్వాహకులు శుచి, శుభ్రతతో పాటు పరిశుభ్రమైన, కల్తీ లేని ఆహార పదార్థాలను వినియోగదారులకు అందించాలన్నారు.

## హెచ్‌సీఏను రద్దు చేయాలి

### టీడీసీఏ ఫౌండర్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్‌రెడ్డి డిమాండ్

హైదరాబాద్, ఆట ప్రతినిధి: ప్రతిభను ప్రోత్సహించకుండా.. పైరవీలకు మొగ్గుచూపుతున్న హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)ను రద్దు చేయాలని తెలంగాణ డిస్ట్రిక్ట్స్ క్రికెట్ అసోసియేషన్ (టీడీసీఏ) ఫౌండర్ ప్రెసిడెంట్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రస్తుత రంజీ సీజన్‌లో ఆడిన రెండు మ్యాచ్‌ల్లో హైదరాబాద్ ఓడిపోవడం చాలా దారుణమన్నారు. తెలంగాణకు చెందిన క్రికెటర్లను పక్కన పెట్టి యూపీ వాడైన రాహుల్‌సింగ్‌ను కెప్టెన్ చేయడమేంటని ప్రశ్నించారు. ప్లేయర్ల ఎంపిక విషయంలో హెచ్‌సీఏలో అవకతవకలు జరుగుతున్నాయన్నారు. జట్టు ఓటమికి బాధ్యత వహిస్తూ హెచ్‌సీఏ సభ్యులు రాజీనామా చేయాలని వెంకటేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. హెచ్‌సీఏ సభ్యత్వాన్ని బీసీసీఐ రద్దు చేసి టీడీసీఏకు అవకాశమివ్వాలని పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

## నగరంలో ఆబ్కారీ దాడులు

### డ్రగ్స్, గంజాయి పట్టివేత.. 8 మంది అరెస్ట్

సిటీబ్యూరో, అక్టోబర్ 23 (నమస్తే తెలంగాణ):నగరంలోని పలు చోట్ల ఉన్న గంజాయి విక్రయ కేంద్రాలపై ఆబ్కారీ అధికారులు దాడులు జరిపి, ఎనిమిది మందిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.3.83 లక్షల విలువ చేసే 8కిలోల గంజాయితో పాటు 9 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్‌ను పట్టుకుని సీజ్ చేశారు. ఆబ్కారీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి కథనం ప్రకారం.. ఆబ్కారీ అధికారులు నగర వ్యాప్తంగా దాడులు నిర్వహించి.. భరత్‌సింగ్, గీతాబాయి, క్రాంతి, నిరంజన్‌తో పాటు గంజాయి డాన్ ధూల్‌పేటకు చెందిన శీలాబాయి, ఒడిశాకు చెందిన సుభాష్‌ను అరెస్టు చేశారు. మరో కేసులో బెంగళూరు నుంచి నగరానికి బస్సులో ఎండీఎంఏ డ్రగ్స్‌ను తీసుకొచ్చిన అజయ్‌కుమార్‌ను నగర డీటీఎఫ్ బృందం లక్డీకాపూల్ బస్టాప్‌లో పట్టుకుని అరెస్టు చేశారు. ఈ కేసులో నిందితుడి వద్ద నుంచి 9గ్రాముల ఎండీఎంఏను స్వాధీనం చేసుకున్నారు. ఎస్టీఎఫ్ ఈఎస్, ధూల్‌పేట ఇన్‌చార్జి నంద్యాల అంజిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడుల్లో రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల అసిస్టెంట్ కమిషనర్లు ఆర్.కిషన్, అనిల్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

**GOLD FINANCE**



★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-335088

**OLD AGE HOME**



★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 8074327715. NT-334825

**PLOT FOR SALE**



★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 9666607146. NT-338784

★శరవేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే బీబీనగర్ టౌన్, AIMSకు అతి సమీపంలో, HMDA & RERA అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్లు కలవు. గే॥క॥, ఆల్ డి॥, స్పాట్ రిజి॥, బ్యాంక్ లోన్, ఫ్రీ సైట్ విజిట్. Ph: 9912357546. NT-336726

**FLAT FOR SALE**



★కమర్షియల్ 2BHK, 1129 Sft., వెంకటాద్రి థియేటర్ బ్యాక్ సైడ్, దిల్‌సుఖ్‌నగర్, JNTU నిజాంపేట్ రోడ్‌లో హైటెన్షన్ రోడ్ 2BHK, 1015 Sft., W/F & చైతన్యపురి ఫణిగిరి కాలనీ 2BHK, 980 Sft. Ph: 9550615070. NT-338769

**WANTED**




★రియల్ ఎస్టేట్ రంగంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ప్రముఖ కం॥లో మార్కెటింగ్ చేయుటకు M/F కావలెను. జీతం+కమీషన్. 9700021777. NT-335095

★రియల్ ఎస్టేట్ రంగంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ప్రముఖ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు M/F కావలెను. శాలరీ + కమీషన్, ఫ్రీ ట్రైనింగ్ (Freshers Only): 9391184511. NT-339356

★ప్రైవేట్ ఆఫీసులలో, షాపింగ్ మాల్స్‌లలో, వివిధ సంస్థలు మరియు కంపెనీలలో పని చేయుటకు కనీసం టెన్త్/ఇంటర్/ఏదైనా డిగ్రీ (పాస్/ఫెయిల్) అయిన ఆసక్తిగల అభ్యర్థులు (M/F) కావలెను. Cell: 9100479493. NT-335099

**PLOT FOR SALE**
❖ నాగార్జునసాగర్ రోడ్ యాచారం
❖ శ్రీశైలం హైవే కడ్తాల్
HMDA & DTCP ...
SREEJA DEVELOPERS
Behind Raghavendra Hotel, Vanasthalipuram, Hyd.
9440919381
9700363377

**WANTED**

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లీట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075కి కాల్ చేయండి. NT-0190

**పూజారి కావలెను**

★గచ్చిబౌలి - జీపీఆర్ఏ క్వార్టర్స్‌లోని శ్రీ రాజరాజేశ్వరీ దేవి - చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో పూజలు చేయుటకు పూజారి కావలెను. ఆసక్తి ఉన్నవారు క్రింది నెంబర్‌కు కాల్ చేయండి: 9492281157. NT-335098

**కావలెను**

★నిరుద్యోగ యువతీ యువకులకు జీవితంలో ఆర్థికంగా స్థిరపడే గొప్ప వ్యాపార అవకాశం (పార్ట్ టైం/ఫుల్ టైం) కలదు. ఆసక్తి గల వారు వెంటనే సంప్ర॥ సెల్: 6281742143. NTK-335005

**WANTED INVESTORS**

★Good Opportunity, Monthly Income: Invites Good Investors for Group of Educational Institutions, Hyd. 8639364374. NT-98822

**SPOKEN ENGLISH**

★Learn Spoken English Online. Call: B.Venkateshwarloo, M.A. English. 9502699896. NT-334836

**CHANGE OF NAME**

★I, RAMACHANDRAN SUDHA, W/o. MAH Shanawaz Siddiqui, R/o. H.No. 16–2-836/4/6, Flat No. 206, Srinivasam Apartment, Saidabad, Hyderabad, Telangana-500 059, have Changed My Name to AYESHA SIDDIQUA. NT-3869

★I, CHANDRAMOULI LATHA, S/o. D/o. W/o. R.Chandramouli, Resident of Flat No. 11-601, My Home Vihanga, Vihanga Road, Vihagna Tower, Gopanpally Village, Gachibowli, Hyderabad-500 032. Change My Name from SUBRAMANYAM LATHA to CHANDRAMOULI LATHA for all purposes. NT-05463

★I, AVULA KRANTHI KUMAR, S/o. A.Satyam, H.No. 1-90/4, Mallikarjuna Nagar, Peerzadiguda, Medchal-Malkajgiri Dist-500 039, TG. Changed My Son Name from AVULA ROHITH to AVULA AAYANSH for all future purposes. NT-335183

**LOST**

★I, KANUKURTHI SRINIVAS, S/o. Kanukurthi Ramchander, R/o. H.No. 23-31/1, Madhura Nagar, Shamshabad, R.R. Dist., T.S-501 218. That I Lost My Original Link Registered Sale Deed Doct.No: 1262/1998, Dt: 05-11-1998, Lost on: 30-09-2024 at Shamshabad Bus Stop area. If any found, please Contact: 9948443382. NT-334525

**LOST**

I, Y.CHANCHU RAMULU, S/o. Y. Kotaiah, Aged about 62 Years, Occ: Business, R/o. H.No. 14-90/G2, Kodandaram Nagar, P&T Colony, Ranga Reddy District, TS. My Shop on Plot No. 3, Part and 3 Part, admeasuring 55 Sq.yds. or its equivalent to 45.98 Sq.mtrs. having plinth area 177 Sft. with RCC Roof in Sy.No. 41, situated at Badangpet, Balapur Mdl., R.R. Dist., Doct. No. 12993/2013, Dated 20-07-2013, while shifting My House I Lost My Document. Finders pls. Contact:
8347270483

**LOST**

★I, SREE RAM CHIMALAKONDA, S/o. Chimalakonda Bhasker Laxmi Narayan, H.No. 2-2-185/40/A/4/1, 402, Heera Mothi Roofs, Bagh Amberpet, Hyderabad-500 013. At the time of house renovation, I've Lost My SSC Certificate, issued by the Board with the Registration Number: 1402200188. I kindly request anyone who may have found it to Call: 8074780958. NT-1406

★I, STEVEN LONG RIGHARD WILLIAMS LONG, Present Address: R/o. 1-4-213/1/66, Sadhana Vihar, Sainikpuri, Hyderabad, Medchel, Telangana. Lost My Original Sale Deed vide Doc.No. 901 of 1993 and Original Gift Settlement Deed vide Doc.No. 57 of 2004, situated at Pradhamapuri Colony, Block No. 19, Kapra, while he was taking Xerox at Sainikpuri X Roads. If found, pls. Contact me: 9676076770, 7893543087. NT-TNK

**పోయినది**

★నేను, వందన నాట్యరాజ్, W/o. జమ్మలమడుగు మహమ్మద్ ఇంతియాజ్ అలీ, కిస్మత్‌పూర్ (గ్రా), గండిపేట్ (మం), రంగారెడ్డి జిల్లా, తెలంగాణ, ఇండియా. నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ ఇం.నెం. 4-19, కిస్మత్‌పూర్, రాజేంద్ర నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500 086 చిరునామాలో కనబడుట లేదు. నా కొత్త పాస్‌పోర్ట్ నెం: X7151933, జారీ చేసిన తేది: 09-03-2023, గడువు తేది: 08-03-2033, జారీ చేసిన ప్రదేశం: హైదరాబాద్ మరియు పాత పాస్‌పోర్ట్ నెం: J4288554, జారీ చేసిన తేది: 29-03-2011, గడువు తేది: 28-03-2021, జారీ చేసిన ప్రదేశం: హైదరాబాద్, ఎవరికైనా కనబడితే దయచేసి మొబైల్ నెం. 09441874025కు తెలియజేయండి. NT-24265

★నేను, వందన నాట్యరాజ్, W/o. జమ్మలమడుగు మహమ్మద్ ఇంతియాజ్ అలీ, కిస్మత్‌పూర్ (గ్రా), గండిపేట్ (మం), రంగారెడ్డి జిల్లా, తెలంగాణ, ఇండియా. నా కుమార్తె విదుషి యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ ఇం.నెం. 4-19, కిస్మత్‌పూర్, రాజేంద్ర నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500 086 చిరునామాలో కనబడుట లేదు. నా కుమార్తె పాస్‌పోర్ట్ నెం: X7158196, జారీ చేసిన తేది: 14-03-2023, గడువు తేది: 13-03-2028, జారీ చేసిన ప్రదేశం: హైదరాబాద్, ఎవరికైనా కనబడితే దయచేసి మొబైల్ నెం. 09441874025కు తెలియజేయండి. NT-24265

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) | ప్రతి అదనపు లైనుకు రూ.75/-
Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్: 9182777805 | L.B.నగర్, వనస్థలిపురం: 9182777209 | అమీర్‌పేట్, మెహిదీపట్నం: 9182777126
మల్కాజిగిరి, E.C.I.L: 9182777125 | ఉప్పల్, తార్నాక: 9182777806 | B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్: 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్: 9182777205